క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరణ

కూసుమంచి: కూసుమంచి ఎంఈఓగా నేలపట్ల ఉన్నత పాఠశాల హెచ్ఎం బాణాల రామాచారి శుక్రవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు పలువురు సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. కాగా రామాచారి ఎంఈఓగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి.

మహిళకు పాము కాటు

నేలకొండపల్లి: నేలకొండపల్లికి చెందిన నాగలక్ష్మి ఇంట్లో శుక్రవారం పూజ చేస్తుండగా పాము కాటేసింది. వెంటనే కుటుంబసభ్యులు అప్రమత్తమై స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

చెత్త, కంప చెట్ల తొలగింపు

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు నుంచి సూర్యతండ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారం, కంపచెట్లతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈనేపథ్యాన గ్రామ రేషన్ డీలర్ జాటోతు సూర్య స్వచ్ఛందంగా ముందుకొచ్చి తన సొంత ఖర్చుతో శుక్రవారం డోజర్ ద్వారా శుభ్రం చేయిస్తున్నారు. ఈమేరకు గ్రామస్తులు సూర్యను అభినందించారు.

అనారోగ్యంతో హెచ్ఎం మృతి

కామేపల్లి: మండలంలోని లాల్యతండా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.సురేశ్‌కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈమేరకు మండల విద్యాశాఖ అధికారి వెంకట్, టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కట్ట శేఖర్‌రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.రాములు, టి.వెంకన్న, జైబా, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సీతారాం, హరిలాల్ ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న అసోసియేషన్ బాధ్యులు

రఘునాథపాలెం: అనారోగ్యంతో బాధపడుతున్న ఫొటోగ్రాఫర్ మాలోత్ రమేష్‌కు రఘునాథపాలెం మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన శుక్రవారం రూ.14,200 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ మంగీలాల్, వైస్ ప్రెసిడెంట్ జగదీష్, కుటుంబ భరోస ఇన్‌చార్జ్ హనుమంతరావు, మాజీ ట్రెజరర్ రామకృష్ణ, బేబీ రవి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సంతాపం..

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రముఖ ఉద్యోగి, లౌకిక భావాలతో ఎల్లప్పుడూ సమాజానికి దోహదపడే వ్యక్తి కందాడై సంపత్ కుమారచార్యులు శుక్రవారం మృతి చెందారు. ఈమేరకు ఖమ్మం మేకల నారాయణ కాలనీలో ఆయన భౌతికకాయానికి ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, కె.శ్రీనివాసరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కూలీ
వినోద	వార్-2, మహావతార్ నర్సింహా
సాయిరాం	కూలీ
ఆదిత్య	సు ఫ్రం సో
శ్రీనివాస	వార్-2, అతడు

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	48	బచ్చలికూర	4
వంకాయ	30		20
బెండకాయ	18	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	20	చుక్కకూర	3
బోడ కాకర	140		20
బీర	30	తోటకూర	4
దొండ	22		20
పొట్లకాయ	36	గోంగూర	4
చిక్కుడు	40		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	18		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		25
చామగడ్డ	26	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	



ఖమ్మంయూరిసెంటర్: కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంపీ రఘురాంరెడ్డి, నాయకులు



ఖమ్మంలీగల్ : జిల్లా కోర్టు ప్రాంగణంలో జెండావిష్కరణ చేస్తున్న ఇన్‌చార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఉమాదేవి



ఖమ్మంవ్యవసాయం: జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



ఖమ్మంఅర్బన్: జలవనరులశాఖ కార్యాలయంలో..



సర్దార్ పటేల్‌స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించిన డీవైఎస్ఓ టి.సునీల్ రెడ్డి



ఖమ్మంవైరారోడ్: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో వందనం చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నేతలు



కూసుమంచిలో వేడుకలో పాల్గొన్న పోలీసులు

జైహింద్..

వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాలు, పలు సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, నెహ్రూ, అంబేడ్కర్ వంటి మహనీయులకు నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారి త్యాగనిరతిని కొనియాడారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకోగా.. చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశభక్తి గీతాలు, నినాదాలతో కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. పలువురు దాతలు విద్యార్థులకు సామగ్రి అందించారు. – సాక్షి నెట్‌వర్క్



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాలతో చిన్నారులు



ఖమ్మం కేఎంసీ కార్యాలయంలో సెల్యూట్ చేస్తున్న మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్, కార్పొరేటర్లు, అధికారులు



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న అడిషనల్ డీసీపీలు ప్రసాదరావు, కుమారస్వామి

పాఠశాలకు వితరణ

కూసుమంచి: మండలంలోని లింగారంతండా ప్రాథమిక పాఠశాలకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు పలు వస్తువులు వితరణగా అందించారు. మాజీ సర్పంచ్ బాణోత్ నాగేశ్వరరావు బీరువాను అందించగా,వడిత్య బాలకృష్ణ మైక్‌సెట్, రమేష్ కుర్చీలు, బాలాజీ గోడ గడియారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'మటన్' విక్రయాలు..

ఖమ్మం అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాంసం విక్రయాలపై నిషేధం ఉన్నా.. నగరంలో ఓ మటన్ వ్యాపారి నిబంధనలను ఉల్లంఘించాడు. నగరంలోని 3వ డివిజన్ పాండురంగాపురంలో శుక్రవారం ఓ షాపు నిర్వాహకుడు బహిరంగంగానే మటన్ విక్రయాలు నిర్వహించినట్టు స్థానికులు తెలిపారు. అధికారులు పట్టింపులేని కారణంగా వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని నగరవాసులు పేర్కొంటున్నారు.



రఘునాథపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో.. సెల్యూట్ చేస్తున్న ఎంపీడీఓ అశోక్‌కుమార్



ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వందనం చేస్తున్న తుంబూరు దయాకర్‌రెడ్డి, నాయకులు



తిరుమలాయపాలెం: తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ విల్సన్



ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి



ఖమ్మం సహకారనగర్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు



ఖమ్మం సహకారనగర్: జెండాకు వందనం చేస్తున్న టీజీఓ బాధ్యులు కస్తాల, వేలాద్రి తదితరులు



నేలకొండపల్లి: కోరట్లగూడెంలో జెండా ఎగురవేస్తున్న అంగన్‌వాడీ టీచర్ నిర్మల



కూసుమంచి: నవోదయ పాఠశాలలో విద్యార్థుల కవాతు



కామేపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..



ఖమ్మంవ్యవసాయం: డీసీసీబీ కార్యాలయంలో..



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో..



రఘునాథపాలెం పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న దాతలు



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన



ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్అండ్‌బీగెస్ట్‌హౌస్ వద్ద భారత రాజ్యాంగ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తగ్గుతూ.. పెరుగుతూ..



వంతెన పైనుంచి ప్రవహిస్తున్న బుగ్గ వాగు

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లి – వీఆర్‌బంజర మధ్య ఉన్న వంతెనపై బుగ్గవాగు ప్రవాహం నాలుగు రోజులుగా ఉధృతంగా ఉంది. గంటల వ్యవధిలోనే వరద ప్రభావం పెరిగి, మళ్లీ తగ్గిపోతోంది. శుక్రవారం ఉదయం 6 గంటలకు వంతెనపై అడుగు ఎత్తులో ప్రవహించించగా.. తర్వాత నీటి మట్టం వంతెన దిగువకు చేరింది. రాకపోకలు సాగించే వారు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

నిలిచిన రాకపోకలు..



బారికేడ్లు ఏర్పాటు చేసిన అధికారులు

తిరుమలాయపాలెం: మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బీరోలు పెద్దచెరువు అలుగు పారింది. సుబ్లేడు – మేడిదపల్లి మధ్య చప్టాపై వరద ఉధృతి పెరిగి రాకపోకలు స్తంభించాయి. తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఎస్ఐ జగదీశ్, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న బండి రమేష్

కూసుమంచి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని, ఈమేరకు పార్టీ శ్రేణులు సిద్ధకావాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూసుమంచి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల పక్షాన పోరాడేది సీపీఎం మాత్రమేనని, తమకు పదవులు వచ్చినా, రాకున్నా ప్రజల కోసం పనిచేస్తున్నామని, ప్రజల మద్దతు తమకు ఉంటుదన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, షేక్ బషీరుద్దీన్, బిక్కసాని గంగాధర్, ఎడవెల్లి రమణారెడ్డి, కర్ణబాబు, గన్యానాయక్, రాధాకృష్ణ, శేషయ్య, నర్సింహారావు, నాగేశ్వరరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కామేపల్లి : కార్మికులకు దక్కాల్సిన హక్కులను ఐక్య ఉద్యమాలతో పోరాటం చేసి న్యాయపరమైన హక్కులను సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు విష్ణు అన్నారు. శుక్రవారం కొత్తలింగాలలో నిర్వహించగా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వ్యతిరేక విధానాలను ఐక్య ఉద్యమాలతో తిప్పికొట్టాలని అన్నారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, బాదావత్ శ్రీను, ఉపేందర్, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, వీరభద్రం, స్వరూప, పద్మావతి, జ్యోతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



భట్టికి వినతిపత్రం ఇస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు

ఖమ్మంమయూరిసెంటర్: గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాలల్లో పార్ట్ టైం అధ్యాపకులుగా పని చేస్తున్న తమకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు శుక్రవారం ఖమ్మంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకులు మాట్లాడుతూ.. గిరిజన గురుకుల కళాశాలల్లో ఐఐటీ, నీట్ బోధనలో ఉన్న తమకు నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని తెలపగా.. సమస్యను పరిష్కరిస్తామని భట్టి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు శివశంకరాచారి, సత్యనారాయణ, వెంకటరెడ్డి, రమేష్, నాగరాజు, దంతెనపల్లి తదితరులు ఉన్నారు.

నీరు నిలిపివేయాలని తహసీల్దార్‌కు..

కామేపల్లి: మండలంలోని సాతానిగూడెం శివారు రాజీవ్‌నగర్ తండా పరిధిలో గల సునతలకుంటలో నీటిని నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఆయకట్టు రైతులు తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కడారి నరేశ్ అనే రైతు కుంటకు గండి పెట్టి నీటిని వదిలిపెట్టడంతో ఆయకట్టు కింద పంట పొలాలు వరద దాటికి కొట్టుకుపోతున్నాయని, వెంటనే కుంటలో నీటిని నిలుపుదల చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రైతులు జ్యోతి, చంద్రు, బిచ్చ, రవి, నరసింహా, రాందాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉట్ల సందడికి వేళాయె..

- శ్రీకృష్ణాష్టమి పండగకు సర్వం సిద్ధం
- ముస్తాబైన ఆలయాలు
- కొనుగోళ్లతో మార్కెట్లు బిజీబిజీ

నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి

ఖమ్మంగాంధీచౌక్: శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలు ఎంతో ఉల్లాసంగా జరుపుకునే ఉట్ల పండుగ రానే వచ్చింది. మన దేశంలో హిందువులు పండుగగా జరుపుకుంటారు. దేవకీ వసుదేవుల ఎనిమిదో గర్భంగా శ్రావణ మాసం కృష్ణ పక్షం అష్టమి తిథి కంసుడి చెరసాలలో శ్రీకృష్ణుడు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే శ్రీకృష్ణ జన్మాష్టమిని ప్రతి ఏటా శ్రావణ మాసం కృష్ణ పక్ష అష్టమి రోజున జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుండగా.. భక్తులు శనివారం పండగను జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. బాల కృష్ణుడిని పూజిస్తే సకల శుభాలతో పాటు సంతాన ప్రాప్తి వస్తుందని నమ్మకం. ఇందుకు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీకృష్ణున్ని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు. ఊయలలో శ్రీకృష్ణ విగ్రహాన్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడుతూ ఆయనను స్మరిస్తారు. వీధుల్లో, కూడళ్లలో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు.



ఖమ్మం నగరంలోని ఓ వీధిలో ఉట్టి కొడుతున్న యువకుడు(ఫైల్)

యాదవులకు ప్రత్యేకం..

యాదవుల కులదైవమైన శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. తమ పిల్లలను, చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలంకరిస్తారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ముగింపు ఘట్టంగా నిర్వహిస్తుండగా.. ఇతర కులాలకు చెందిన వారు ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడంతో పండగకు మరింత వన్నె తెస్తోంది. కాగా, ప్లిలలను కృష్ణుని, గోపికల రూపాలలో అలకరించేందుకు తల్లదండ్రులు ఆసక్తి కనబరుస్తుండడంతో మార్కెట్‌లో ఆయా డ్రస్సులు, పిల్లన గ్రోవులు, నెమలి పించాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

బీజేపీతోనే సామాజిక న్యాయం

నేలకొండపల్లి: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు గల్లా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తకొత్తూరు గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ ఆధ్వర్యాన రైతు, కూలీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర పథకాలు అందుతున్న తీరు తెలసుకుని కూలీలు, రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, సంతోష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, అనంతు ఉపేందర్, మన్నె కృష్ణారావు, మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, రామకృష్ణ, తంగిళ్ల సతీష్, దివాకర్,నాగసాయి, వెంకటేశ్వర్లు, కంటు లక్ష్మీనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కూలీలతో కలిసి నాట్లు వేస్తున్న బీజేపీ నాయకులు